తరంగాలు

జాతీయ దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

16 ఫిబ్రవరి 2024

సంపుటి: 01

సంచిక: 259

పేజీలు: 8

వెల రూ.5.00

Epaper: www.tharangalu.com

Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna


## దారుణం.. ఇద్దరు బాలికలపై అత్యాచారం


- బాలికలకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం



**తరంగాలు/ అమరావతి:** పల్నాడు జిల్లా నరసరావుపేటలో దారుణం జరిగింది. కొందరు యువకులు ఇద్దరు బాలికలకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం జరిపిన ఘటన జిల్లాలో సంచలనం కలిగిస్తుంది. నరసరావుపేటలో బుధవారం సాయంత్రం నుంచి ఇద్దరు బాలికలు కనిపించకుండా పోయారు. దీంతో కంగారు పడ్డ వారి తల్లిదండ్రులు మిగతాది 2లో

## సీఎం కావడానికి హరీశ్ రావు ప్లాన్

- హరీశ్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయి
- కేసీఆర్‌ను వ్యతిరేకించి వస్తే అందుకు సపోర్ట్ చేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తరంగాలు/ హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడారు. హరీశ్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయన్నారు. సీఎం కావడానికి హరీశ్ రావు ప్లాన్‌లో ఉన్నట్టున్నారు అంటూ సెటైర్ వేశారు. కేసీఆర్‌ను వ్యతిరేకించి వస్తే అందుకు సపోర్ట్ చేస్తామని చెప్పారు. ఆ పార్టీ కవిత, హరీశ్, కేటీఆర్‌ల పేర్ల మీద విడిపోతుందని.. బీఆర్ఎస్‌లో నాలుగు పార్టీలు అవుతాయని వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు పార్టీలో ఎల్పీ లీడర్ కూడా కాలేదని, 20 మందితో ఆ పార్టీ లీడర్ కావాలని సవాల్ విసిరారు. కట్టె పట్టుకొని తిరుగుతున్న కేసీఆర్ పులి ఎట్లా అవుతారని, 60 కిలోలు ఉన్న వ్యక్తి పులి అయితే 86 కిలోలు ఉన్న తానేం కావాలని కోమటిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకో 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మేనిఫెస్టో విడుదలపై ఉత్కంఠ!

- రాప్తాడు సిద్ధం సభకు ఏర్పాట్లు పూర్తి
- పది లక్షల మంది హాజరవుతారని అంచనా
- సిద్ధం సభ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైసీపీ శ్రేణులు, రాష్ట్ర ప్రజలు
- మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి హామీలు, వరాలు ఇవ్వబోతున్నారన్న ఆసక్తి నెలకొంది

**తరంగాలు/ అనంతపురం :** ఫిబ్రవరి 18వ తేదీన సీఎం జగన్ అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో పాల్గొంటారు. ఇప్పటికే సిద్ధం సభలు సక్సెస్ అవ్వడంతో జోష్ మీద ఉన్న వైసీపీ శ్రేణులు, రాప్తాడు సిద్ధం సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం రాయలసీమ నాలుగు జిల్లాల నుంచి పది లక్షల మంది సిద్ధం సభకు హాజరవుతారని వైసీపీ నాయకులు అంచనా వేస్తున్నారు. రాప్తాడు సిద్ధం సభ వైసీపీ శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పుకోవాలి..! ఎందుకంటే రాప్తాడు సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. ఈ ఎన్నికల మేనిఫెస్టోలో మిగతాది 2లో

# సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

**న్యూఢిల్లీ :** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా మిగతాది 2లో





### ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

02లో..



### భారతీయులను రక్షించిన నేపాల్ పోలీసులు

02లో..



### వరకట్న వేధింపులు తాళలేక ఆత్మహత్య

02లో..

# పిల్లల కిడ్నాప్ పుకార్లు...!

- సామాజిక మాధ్యమాల్లో ప్రచారం
- వణికిపోతున్న పిల్లల తల్లిదండ్రులు
- పల్లె, పట్నం అంతటా అదే పరిస్థితి
- కొత్తవాళ్లు కనబడితే అనుమానిస్తున్న జనం



**తరంగాలు/ హైదరాబాద్:** పిల్లల కిడ్నాప్ ముఠాలు తిరుగుతున్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం జనానికి కునుకు లేకుండా చేస్తోంది. చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారని, ఫలానా ఊళ్లో ఎత్తుకెళ్లారని, ఇంకో ఊళ్లో కిడ్నాపర్లను ప్రజలు పట్టుకున్నారని.. ఇలా ఏదో ఒక వీడియోను సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అంతటా కిడ్నాప్ ఫోబియా పట్టుకుంది. పలు ప్రాంతాల్లో ముఠాలు తిరుగుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఎక్కడో జరిగిన కిడ్నాప్‌కు సంబంధించిన వీడియోను తాజాగా కొందరు సోషల్ మీడియాలో చేయడంతో జనం ఆందోళనకు గురవుతున్నారు. అది పాతదా, కొత్తదా తెలియకుండానే పోస్టులు పెడుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన వీడియోలు కూడా ఇక్కడ వైరల్ చేస్తున్నారు. ఎప్పుడో, ఎక్కడో జరిగిన వాటిని తాజాగా జరిగినట్లు చూపే ప్రయత్నం చేస్తుండడంతో అంతటా ఆందోళన నెలకొంది. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా ప్రతిచోటా పిల్లల కిడ్నాపుల మిగతాది 2లో

## పరీక్ష వాయిదా వేయాలంటూ డిమాండ్..!

- పరీక్షను కనీసం నెల రోజుల పాటు వాయిదా వేయాలి
- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము



**తరంగాలు/ విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ జగన్ సర్కార్ వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1, 2 నోటిఫికేషన్లతోపాటు లెక్చరర్ పోస్టులు, టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అయితే ఏ పరీక్షకు కూడా సన్నద్ధతకు సరైన సమయం ఇవ్వకుండా వెంటవెంటనే నియామక పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష సన్నద్ధతకు అదనంగా సమయం మిగతాది 2లో



### 50మంది ప్రయాణికులను కాపాడి.. కన్నుమూశాడు

02లో..



## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆటో డ్రైవర్లకు అదిరిపోయే గిఫ్టులు

**తరంగాలు/ హైదరాబాద్:** నేత కె చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని సుమారు 1000 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను బహుమతిగా ఇవ్వాలని యోచిస్తోంది. ఏడాదికి లక్ష రూపాయల బీమా కవరేజీని అందించనున్నట్టు పార్టీ నేత టి సాయి కిరణ్ తెలిపారు. దీనితో పాటు, శారీరక వికలాంగులకు వీల్‌చైర్‌లను అందజేస్తుందని ఆయన తెలిపారు. కేసీఆర్ జీవితంపై "తానే ఒక చరిత్ర" (ఆయన చరిత్ర వ్యక్తి) అనే డాక్యుమెంటరీతో ఆయన చిన్ననాటి నుంచి ఇటీవల జరిగిన 'ఛలో నల్గొండ' సభ వరకు ప్రధాన ప్రతిపక్షనేతగా ఆయన జీవితంపై 30 నిమిషాల మిగతాది 2లో

## సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

– మొదటి పేజీ తరువాయి

చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యా నా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షి స్తున్నారు. ౖతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

## దారుణం.. ఇద్దరు బాలికలపై అత్యాచారం

– మొదటి పేజీ తరువాయి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసును నమోదు చేసి అప్రమత్తమయ్యారు. సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అన్ని పోలీసు స్టేషన్లకు సమాచారం అందించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దశలో ఇద్దరు బాలికలు గృహ నిర్బంధంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి బాలికలను కాపాడి తల్లిదం డ్రులకు అప్పగించారు. యువకులు శీతల పానీయంలో మత్తుమందు కలిపి బాలికలకు ఇవ్వడంతో వాటిని తాగిన ఇద్దరూ స్పృహ పడిపోవడ ంతో వారిని గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం జరిపినట్లు పోలీసులు వెల్లడి ంచారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

## మేనిఫెస్టో విడుదలపై ఉత్కంఠ!

– మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలకు ఎలాంటి హామీలు, వరాలు ఇవ్వబోతున్నారన్నదీ ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే రాప్తాడు సిద్ధం సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భీమిలి, దెందులూరు సిద్ధం సభలు సక్సెస్ కావడంతో ఫుల్ జోష్ మీద ఉంది వైసీపీ. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల సిద్ధం సభల కంటే దీటుగా రాయలసీమలో సిద్ధం సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాయలసీమ నాలుగు జిల్లాల వ్యాప్తంగా మొత్తం 49 నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున వైసీపీ అభిమానులు, కార్యకర్తలు రాప్తాడులో జరగబోయే సిద్ధం సభకు హాజరవుతారని వైసీపీ నాయకులు చెబుతున్నారు. దాదాపు పది లక్షల మంది రాప్తాడు సిద్ధం సభకు హాజరవుతారని నాయకులు అంచనా వేస్తున్నారు. రాప్తాడు నియోజక వర్గంలోని 100 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధం భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభా వేదికపై 300 మంది కూర్చునే విధంగా ఏర్పాటు చేశారు. వైసీపీ కార్యకర్తల కోసం 100 గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఏం చెప్పబోతున్నారనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది%"% ఎందుకంటే రాప్తాడు సిద్ధం సభలో ఎన్నికల శంఖారావంలో భాగంగా సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. ఎలాంటి హామీలు ఇవ్వబోతున్నారు. ప్రజలకు ఎలాంటి వరాలు ప్రకటించబోతున్నారు. అనేదానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. 2024 లో అధికారులకు వచ్చిన తర్వాత అమలు చేయబోయే హామీల ప్రకటనపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. ఫిబ్రవరి 18న సిద్ధం సభలో వరాలు, హామీలను ప్రకటించాలని సీఎం జగన్ నిర్ణయించినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని, రాబోయే ఎన్నికల్లో ఆ హామీలను కొనసాగిస్తూ ఇంకా ఎలాంటి హామీలు ఇవ్వాలనే దానిపై సీఎం జగన్ దృష్టి పెట్టారట.. ప్రధానంగా సీఎం జగన్ రైతు రుణమాఫీ ప్రకటన చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.

## పిల్లల కిడ్నాప్ పుకార్లు...!

– మొదటి పేజీ తరువాయి

గురించి చర్చ జరుగుతోంది.

**ఇంటికి చేరేవరకు ఆందోళనే**

స్కూల్‌కు వెళ్లిన పిల్లలు తిరిగి ఇంటికి చేరేదాకా తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. కొందరయితే స్కూళ్లకు వెళ్లి ఎవరైనా వస్తే తమ పిల్లల్ని వారితో పంపవద్దని చెబుతున్నారు. ఇంకొందరు తల్లిదండ్రులు చదువుపోయిన సరే అంటూ ఇంటి వద్దే ఉంచుతున్నారు. పరీక్షలకు సమయం దగ్గర పడుతున్న వేళ కిడ్నాపుల ప్రచారం పిల్లల చదువులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అన్ని ప్రాంతాల్లో కిడ్నాపులంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో పిల్లలు కాసేపు కనిపించకపోయినా తల్లిదండ్రులు అనుమానించే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కాలంలో జిల్లాలో కిడ్నాపులు జరిగినట్లు ఎక్కడా కేసులు నమోదు కాలేదు. కానీ సామాజిక మాధ్యమాల్లో ఫలానా ఊళ్లో కిడ్నాప్ జరిగిందటూ రోజుకో ప్రాంతంపై ప్రచారం చేస్తున్నారు. ఇది మరింత ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని వీడియోలు చూస్తుంటే అవి ఇతర రాష్ట్రాలకు చెందినవి ఉంటున్నాయి. అయినా జనం మా ఊళ్లో, పక్క ఊళ్లో పిల్లలు కిడ్నాప్ అయ్యారంటూ బంధువులకు ఫోన్లు చేసి చెబుతుండడంతో నిజమే అని నమ్మే పరిస్థితి ఏర్పడింది.

**– కొత్తవారొస్తే..!**

పట్టణాలతో పాటు పల్లెల్లో కొత్త వ్యక్తులు కనబడితే, ఇతర ప్రాంతాల రిజిస్ట్రేషన్లు కలిగిన కార్లు కనబడితే చాలు కిడ్నాపర్లే అని భావిస్తున్నారు. ఎవరో ఒకరు వారిని చూసి సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో క్షణాల్లో జనంపోగై కొత్తగా కనబడుతున్న వ్యక్తులను నిలదీస్తున్నారు. వారిపై దాడికి సైతం వెనకాడడం లేదు. ఇటీవల కాలంలో ఎక్కడా కిడ్నాపులు అయ్యాయా లేదా అని తెలియకుండానే, సోషల్ మీడియాలో తప్పు డు ప్రచారం జరుగుతోందని పోలీసు అధికారులు కొట్టిపారేస్తున్నారు. ఏది ఏమైనా నిజానిజాలు తెలుసుకోకుండా అందరూ పుకార్లను నమ్ముతూ వాటిని షేర్ చేయడం ఇబ్బందికరంగా తయారైంది.

# మనసైన వాడిని కర్కశంగా మట్టుబెట్టేసింది




డెస్క్ : ప్రేమ అనే రెండక్షరాలు చాలు కలకాలం అన్యోన్యంగా కలిసి ఉండటానికి. కాస్త తేడా వచ్చిన ఇంక అంతే. తన విశ్వరూపం అంతా చూపించేస్తుంది. తనకు దక్కని వారు వేరెవరికి దక్కకూడదనే భావనతో ఓ యువతి తాను ప్రేమించిన యువకుడిని దారుణంగా హతమార్చిన ఉదంతం ఉలిక్కిపడేలా చేసింది. తనను ప్రేమించి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి జీర్ణించుకోలేకపోయింది. కోపంతో రగిలిపోయింది. మాయమాటలతో నమ్మించి మనసైన వాడిని కర్కశంగా మట్టుబెట్టేసింది. అనంతరం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి ఏమీ ఎరగనట్లు నటించింది. చివరికి చిన్న క్లూతో అడ్డంగా దొరికిపోయి కటకటాలపాలయ్యింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీలో జరిగింది. ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ సిప్రి బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరారీలోని నివాసముండే గగన్ సహారియాకు ఇన్‌స్టాగ్రామ్‌లో అస్సాంకు చెందిన ఓ యువతితో పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమకు దారి తీసింది. ఇద్దరూ గాఢంగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. కొన్ని రోజుల తర్వాత గగన్ ప్లేట్ ఫిరాయించేశాడు. మరో యువతిని పెళ్లి చేసుకునేందుకు రెడీ అయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రియురాలు కక్ష పెంచుకుంది. అస్సాం నుంచి డైరెక్ట్ గా ఝాన్సీకి వచ్చింది. గగన్ ను అంతమొందించాలని భావించింది. ముందస్తు ప్లాన్ ప్రకారం తన బావతో కలిసి దారుణంగా హతమార్చింది. అనంతరం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించింది. విషయం తెలిసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాధితుడి తల్లి వాంగ్మూలాన్ని తీసుకున్నారు. "తన కుమారుడి పెళ్లి కాగానే అతని మొదటి స్నేహితురాలు ( ప్రియురాలు ) సోషల్ మీడియాలో మెసేజ్ లు చేసేది. వివాహ బంధాన్ని వదులుకోవాలని గగన్‌పై ఒత్తిడి తెచ్చింది. ఫిబ్రవరి 6న గగన్ ఇంట్లో ఉన్న సమయంలో యువతి, ఆమె బావ ఇద్దరూ ఇంటికి వచ్చి గగన్ ను కారులో తీసుకెళ్లారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

**తరంగాలు/ హైదరాబాద్ :** గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయులను రక్షించిన నేపాల్ పోలీసులు

**న్యూఢిల్లీ:** అమెరికాకు అక్రమంగా తరలించే ముఠా 11 మంది భారతీయులను నేపాల్‌లో బంధించింది. ఈ విషయం తెలుసుకున్న ఆ దేశ పోలీసులు ఒక ఇంటిపై రైడ్ చేశారు. ఆ ముఠా బంధించిన భారతీయులను రక్షించారు. ఢిల్లీ, హర్యానాకు చెందిన సుమారు 11 మంది అక్రమ మార్గంలో అమెరికా వెళ్లేందుకు ప్రయత్నించారు. దీని కోసం ఒక ముఠాకు ఒక్కొక్కరు రూ.45 లక్షల చొప్పున చెల్లించారు. ఆ ముఠా సభ్యులు 11 మంది భారతీయులను నేపాల్‌కు తరలించారు. అక్కడి నుంచి అమెరికాకు పంపుతామని నమ్మించారు. గత నెల రోజులుగా ఒక ఇంట్లో వారిని బంధించారు. కాగా, నేపాల్ పోలీసులకు ఈ విషయం తెలిసింది. దీంతో రాజధాని కాఠ్మండులోని రాటోపుల్ ప్రాంతంలో ఉన్న ఆ ఇంటిపై రైడ్ చేశారు. బందీలుగా ఉన్న 11 మంది భారతీయులను రక్షించారు. ఆ ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఆ ముఠా మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నదని నేపాల్ పోలీస్ అధికారి ఆరోపించారు. నేపాల్ మీదుగా అమెరికా తరలించేందుకు ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.45 లక్షల చొప్పున వసూలు చేసినట్లు తమకు తెలిసిందని చెప్పారు.

# కలకలం రేపుతున్న ర్యాగింగ్

- ర్యాగింగ్ పేరిట నానా హింసలు
- ర్యాగింగ్‌పై విచారణ చేపట్టిన పోలీసులు




డెస్క్ : ఏదైన హద్దుల్లో ఉంటె అందం. హద్దు మీరితే అనర్థం. ఈ మాట ఇప్పుడు చెప్పడానికి కారణం పడగ విప్పిన ర్యాగింగ్ పెనుభూతం. సాధారణంగా కళాశాల విద్య, వికాసాన్ని అందించడంతోపాటుగా ఎన్నో మధుర జ్ఞాపకాలను కూడా అందిస్తుంది. కళాశాలలో అల్లరి చేయడం సహజం. అల్లరి చెయ్యాలి కానీ ఆ అల్లరి కూడా అందంగా ఉండాలి. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలి.జూనియర్స్ ని సోదర భావంతో చూడాలి. అన్నింటికీ మించి విద్యార్థికి క్రమశిక్షణ, సంస్కారం ఉండాలి. వీటిలో ఏది లోపించిన ఆ విద్యార్థి జీవితం పాడైనట్లే. అయితే సరదాగా సాగాల్సిన విద్యార్థుల జీవితం ర్యాగింగ్ ఉచ్చులో చిక్కుకుంటుంది. కొందరు సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో రాక్షసులుగా మారుతు న్నారు. కాలేజీలను ర్యాగింగ్ భూతం వదలడంలేదు.. ర్యాగింగ్ కట్టడికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా తరచుగా జూనియర్ విద్యార్థులు వేధింపులకు గురవుతూనే ఉన్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లా రామగుండం వైద్య కళాశాలలో సీనియర్లు రెచ్చిపోయారు. అర్ధరాత్రి జూనియర్ల హాస్టల్ రూమ్‌లోకి చొరబడి వేధింపులకు గురిచేశారు. ఇద్దరు విద్యార్థులకు గుండు కొట్టి, మీసాలు తొలగించారు. సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. రామగుండం మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతూ, కాలేజీ అనుబంధంగా ఉన్న హాస్టల్ లో ఉంటున్న ఇద్దరు విద్యార్థుల గదుల్లోకి సోమవారం రాత్రి సీనియర్లు మూకుమ్మడిగా చొరబడ్డారు.జూనియర్లను ప్రశ్నలతో వేధిస్తూ జుట్టు అంతలా ఎందుకు పెంచారని నిలదీశారు.అనంతరం ట్రిమ్మర్ తో గుండు చేసి, మీసాలు కూడా తొలగించారు. వారితో పాటు మరో ముగ్గురు విద్యార్థులను కూడా ర్యాగింగ్‌తో వేధించారు. ర్యాగింగ్ పేరుతో సీనియర్లు చేస్తున్న ఆగడాలతో విసిగిపోయిన జూనియర్లు మంగళవారం కాలేజీలో ఆందోళన చేపట్టారు.

## భారత్-ఖతార్ స్నేహానికి కొత్త ఉత్సాహం



**న్యూఢిల్లీ:** భారతదేశం– ఖతార్ మధ్య చారిత్రాత్మక సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఖతార్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఖతార్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి సుల్తాన్ బిన్ సాద్ అల్–మురైఖీ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. దీని తర్వాత భారతీయ సమాజం కూడా ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికింది. బుధవారం అర్ధరాత్రి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఖతార్ రాజధాని దోహా చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీకి ఖతార్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఖతార్ అమిర్ షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్ థానీ మోదీకి స్వాగతం పలికారు. భారత్, ఖతార్ మధ్య సంబంధాల పెంపుదలపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని మోదీ అద్భుతంగా అభివర్ణించారు. అనంతరం ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్–ఖతార్ సంబంధాలతోపాటు ప్రపంచ సమస్యలపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ లో కీలక విషయాన్ని షేర్ చేశారు.

"నా ఖతార్ పర్యటన భారత్–ఖతార్ స్నేహానికి కొత్త ఉత్సాహాన్ని నింపింది. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సంస్కృతికి సంబంధించిన కీలక రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి భారతదేశం ఎదురుచూస్తోంది. ఆతిథ్యం ఇచ్చినందుకు ఖతార్ ప్రభుత్వానికి, ప్రజలకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అంటూ ట్వీట్ చేసి ఓ వీడియోను పంచుకున్నారు.

సోషల్ మీడియా పోస్ట్‌ను పంచుకుంటూ, ప్రధాని నరేంద్ర మోడీ.. భారతదేశం – ఖతార్ మధ్య సంబంధాలు నిరంతరం బలోపేతం అవుతున్నాయని రాశారు. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్‌తో తాను భేటీ అయినట్లు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఇరు దేశాల మధ్య సంబంధాలపై సమీక్షించామన్నారు. అనేక రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకునే మార్గాల గురించి కూడా చర్చించామని.. పరస్పర సహకారం కోసం ఇరు దేశాలు ఎదురుచూస్తున్నాయంటూ తెలిపారు.

## పరీక్ష వాయిదా వేయాలంటూ డిమాండ్..!

– మొదటి పేజీ తరువాయి

కావాలని, పరీక్షను కనీసం నెల రోజుల పాటు వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ఐదేళ్లుగా యువజన సంఘాలు, నిరుద్యోగులు అనేక పోరాటాలు చేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అభ్యర్థులు సిద్ధమయ్యేందుకు సరైన సమయం ఇవ్వకపోవడం లేదనీ, సిలబస్ మార్పు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని పరీక్షను కనీసం నెల రోజుల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నాయకులు అమీర్, అరుణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏపీపీఎస్సీ గ్రూప్ 2 కింద మొత్తం 897 పోస్టుల భర్తీకి గానూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.83 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గతంతో పోల్చితే ఈసారి పోస్టుల సంఖ్య పెరగడంతో నిరుద్యోగులు గ్రూప్ 2పై కోటి ఆశలు పెట్టుకున్నారు. కానీ ఈ సారి సిలబస్‌లో మార్పులు చేశారు. మారిన సిలబస్‌తో సిద్ధమయ్యేందుకు అభ్యర్థులు అదనంగా సమయం కావాలంటూ కోరుతున్నారు. ఇప్పటికే కమిషన్ గ్రూప్ 1 హాల్ టికెట్లు కూడా విడుదల చేసింది. ఫిబ్రవరి 25న పరీక్ష నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సమయం తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తమ గోడు విని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు.

## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆటో డ్రైవర్లకు అదిరిపోయే గిఫ్టులు

– మొదటి పేజీ తరువాయి

డాక్యుమెంటరీని 17వ తేదీన విడుదల చేయనున్నారు. హైదరాబాద్ లో పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, క్యాడర్‌తో సహా సీనియర్ నేతలందరూ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రం, నగరం నలుమూలల నుండి కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి ఆ రోజు ఉదయం 9:30 గంటలకు తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు. పార్టీ కార్యాలయంలో పార్టీ కి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. ఆలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిపేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. పేషేంట్స్ కు పండ్ల పంపిణీ, వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**తిరుమల :** రథ సప్తమి వేడుకల సందర్భంగా తిరుమలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. టీటీడీకి అనుబంధంగా ఉన్న ఆలయాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. తిరుమలలో స్వామివారితో అమ్మవార్లు సప్త వాహనాలపై ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు. సూర్యప్రభ వాహనం, హంస వాహనం, అశ్వ వాహనం, గరుడ వాహనం, చిన్న శేష వాహనం, చంద్రప్రభ వాహనం, గజ వాహన సేవలను నిర్వహించనున్నామని వివరించారు. తిరుపతిలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీనివాస మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, చంద్రగిరిలోని కోదండరామ స్వామి వారి దేవాలయంలోనూ, శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం రథసప్తమి వేడుకలను ప్రతి సంవత్సరం మాదిరిగా ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.

# రాజకీయాల్లో నోటి దురుసుతనం గత ప్రభుత్వ పాపమే

- **విజ్ఞతతో ప్రతిపక్ష పాత్ర పోషించడం తప్ప గత్యంతరం లేదు సుమా!**
- **తనను తాను అతిగా ఊహించుకోవడం ఇబ్బెట్టుగా ఉంటుంది**
- **సామాజిక రాజకీయ విశ్లేషకులు : వడ్డేపల్లి మల్లేశం**

**డెస్క్:** రాజకీయాలలో అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యంగా కెసిఆర్ పాలనలో ప్రారంభమైనది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వ పెద్దలతో పార్టీ బాధ్యులతో అసభ్యంగా మాట్లాడి నయవంచనకు గురైన పార్టీ బారాస. అందుకు ప్రతిగా బిజెపితో పాటు కాంగ్రెస్ ఇతర అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకరిని మించి మరొకరు అదే భాషను మాట్లాడి విజ్ఞత గల రాజకీయాలకు ద్రోహం తలపెట్టడం జరిగింది. దాని పర్యవసానమే కేంద్ర మంత్రిని రండ అని బారాసావాళ్లు అంటే బారాస వాళ్ళ బెదిరింపులు అక్రమ అరాచక వాదాలకు ప్రతిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ను రండ అనక చెప్పలేదు. అంటే రాజకీయాలు ఎంత భ్రష్టు పట్టిపోయినాయో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమం ఇంతటితో ఆగలేదు మాజీ ఎమ్మెల్యే ఎంపీ ఇటీవల అనేక ఆరోపణలకు గురై ఓటమిపాలైన బాల్క సుమన్ ఒక సభలో ముఖ్యమంత్రిపైకి చెప్పులు లేపి చెప్పుతో కొడతా అని మాట్లాడం తారాస్థాయికి చేరుకున్నది. అయినా ఆ పార్టీ అధినేత ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆ పార్టీ దురుసుతనానికి అసభ్యత అనాగరిక తకు నిదర్శనం కాదా? ఇదే కోవలో బుధవారం జరిగిన చలో నల్లగొండ సభలో మాట్లాడిన బారాసా అధినేత కాంగ్రెస్ పరిపాలనను "దద్దమ్మల పాలన" అని దుర్భాషలాడుతూనే నన్ను నిందిస్తే ఏమొస్తుంది అని మాట్లాడడం ఆత్మవంచనే అవుతుంది.

**చలో నల్లగొండలోని కీలక అంశాలు**

కృష్ణా జలాలకు సంబంధించి కీలక అంశాలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి




రావలసిన బదులు బహిరంగ సభ ఏర్పాటు చేసుకొని మాట్లాడడం అంటే బాధ్యతను విస్మరించడమే. కృష్ణా జలాలకు సంబంధించిన ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించబోమని అసెంబ్లీలో తీర్మానం చేస్తున్న తరుణంలో కూడా ప్రతిపక్ష నేత కేసిఆర్ సభకు రాకపోవడం కర్తవ్యాన్ని విస్మరించి సభను ప్రజలను సబ్జెక్టును పక్కదారి పట్టించడమే అవుతుంది. ఇక నల్లగొండ సభ రాజకీయాల కోసం కాదంటూ " నేను పదవి నుంచి తప్పుకోగానే కరెంటు పోతున్నది" అని కెసిఆర్ లే నిపోని ఆరోపణలు ప్రజలను తప్పుదారి పట్టించడమే. ప్రజలు ప్రజాస్వామి కవాదులు బారాస ప్రభుత్వ తప్పిదాలను ప్రస్తుతం చేస్తున్న అరాచక అక్రమ విధానాలను బెదిరింపులు బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి రూపంలో చవి చూడవలసి ఉంటుంది అని గుర్తిస్తే మంచిది. "కాంగ్రెస్ నేతలకు పదవులు డబ్బులు పైనే మమకారమని పాలిచ్చే బర్రె లాంటి బారాసాను ఓడించి దున్నపోతు వంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తెచ్చు కున్నారని కెసిఆర్ వ్యా ఖ్యానించడం తనను తాను సమర్థించుకోవడమే, ఓటమిని అంగీకరించకపోగా అహంకారపూరితంగా వ్యవహరించడమే అవుతుంది. మేడిగడ్డ ప్రాజెక్టు లోని అవినీతి పిల్లర్ల కు0 గుబాటు గురించి ప్రస్తావించిన ప్రతిసారి వందల పిల్లర్లలో ఒకటి రెండు దెబ్బతింటే రిపేర్ చేయాలి కానీ మూసి మూసుకు పోలేదా? నాగార్జునసాగర్ కుంగలేదా? పొరపాటు జరుగుతే తప్పేంటి అని సమర్థించుకోవడం చేసిన నేరాన్ని అంగీకరించడమే అవుతుంది. కృష్ణా జలాల హక్కులకు సంబంధించిన సమస్య పైన కాంగ్రెస్ పరస్పరం విమర్శించుకోవడం కాకుండా నిపుణుల సమక్షంలో పూర్వాపరాలు, గత ఒప్పందాలు, అంగీకరించిన విషయాల పైన నిగ్గు తేల్చుకోవడం చాలా అవసరం. అధికారం కోల్పోయి రెండు నెలలు కాకముందే " అధికారం ఎవరికి శాశ్వతం కాదని రెట్టింపు వేగంతో మళ్ళీ అధికారంలోకి వస్తామని " బారాస అధినేత కేసీఆర్ అంటే గతంలో ఆరు నెలల్లో ప్రభుత్వాన్ని కూ లదోస్తామని బారాస నాయకులు ప్రకటించడం పదవి, అవినీతి, అక్రమార్జనకు ఏ రకంగా తెగబడింది అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షులు హోదాలో కేసీఆర్ను లక్ష కోట్ల అవినీతికి పాల్పడినాడని విమర్శించినప్పుడు కనీసం కూడా స్పందించకపోవడం అంటే నేరాన్ని అంగీకరించడమేనా? "కాలు విరిగినా కట్టబట్టుకొని నల్లగొండకు సభకు వచ్చినాను" అని గొప్పలు చెప్పుకోవడం కాదు హైదరాబాదులో ఉన్న అసెంబ్లీకి రాకపోవడం అంటేనే చట్టసభలు ప్రజల పట్ల బారాసాకు ఉన్న చులకన భావం అర్థం




అయిపోతున్నది. గతంలో ఉన్నటువంటి సెక్రటేరియట్ కు ఏనాడు కూడా వెళ్ళని నాటి ముఖ్యమంత్రి అప్పనంగా భవనాన్ని కూల్చివేసి కొత్త భవనం కట్టే లోపే అధికారం కోల్పోవడం అంటే చట్టసభలు ప్రజా భవనాలను ఖాతరు చేయకపోవడమే అని అర్థమవుతున్నది. ప్రజాస్వామ్య విలువల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా ప్రజా తీర్పును గౌరవించి కట్టబెట్టిన ప్రతిపక్ష స్థానాన్ని పదిల పరుచుకొని ప్రజల విశ్వాసాన్ని పొందాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని, మానవ హక్కులను పౌర హక్కులను గౌరవిస్తామని, నిర్బంధం అణచివేతను తొలగిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాన్ని దద్దమ్మ పాలన అనడం బారాస మానసిక స్థితిని వైఫల్యాన్ని నేర ప్రవృత్తిని తెలియజేస్తున్నది

**తనను తాను అతిగా ఊహించుకోవడం ఇబ్బెట్టుగా ఉంటుంది**

నల్లగొండ సభలో బారాస అధ్యక్షుడు కేసీఆర్ నేను సాధించిన తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చోలేను. కృష్ణా జలాలలో తెలంగాణ హక్కుల కోసం పోరాడడానికి బొబ్బిలిలా వచ్చాను. అంటూ మాట్లాడమంటే తెలంగాణ తన సొంత జాగీరుగా ప్రకటిస్తే ఎవరు అంగీకరించరు. అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి దశాబ్దాల చరిత్ర ఉంది టిఆర్ఎస్ పార్టీ ఏర్పడక ముందు 50 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ప్రజా సంఘాలు పార్టీలు విద్యార్థి సంఘాలు పోరాటం చేసిన విషయాన్ని కెసిఆర్ అంగీకరిస్తే మంచిది. తెలంగాణ రాష్ట్ర అవశ్యకతకు సంబంధించిన భావజాలాన్ని ప్రజలలో నింపి చైతన్యంతో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రజా సంఘాలు పెట్టిన బిక్ష తెలంగాణ రాష్ట్రం. కానీ తెలంగాణ తన వల్లనే వచ్చింది అనడం ఎవరు అంగీకరించరు. తెలంగాణ కోసం 1200 పైగా విద్యార్థులు యువత అమరులైతే కనీసం వారి కుటుంబాలను గుర్తించనటువంటి బారాస నేను సాధించిన అని కేసీఆర్ ప్రకటించడం ఆత్మవంచనే అవుతుంది. కెసిఆర్ పరిపాల నుండి తప్పుకోగానే కరెంటు పోతున్నది అ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయడం చట్ట సభలోను బయట దూకుడుగా వ్యవహరించడం చట్ట వ్యతిరేకమే కాదు నేరం కూడా. చట్టం తన పని తాను చేసుకోయే క్రమంలో పరిపాలనకు ఆటంకం కలిగిస్తున్న ప్రతిపక్ష పార్టీ పైన కఠినంగా వ్యవహరించాలి .అదే సందర్భంలో న్యాయ వ్యవస్థ కూడా అహంకారం ఆధిపత్యపూరితమైన మాటలు అనాగరిక అసభ్య పదజాలం వాడుతున్న బారాస నాయకుల చేష్టలపై సుమోటోగా చర్యలు చేపట్టవలసిన సమయం ఆసన్నమైనది. ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నాణ్యత లోపం పైన ఆందోళన చెంది తగు చర్యలు తీసుకుంటూ ప్రతిపక్ష పార్టీని కూడా ఆహ్వానిస్తూ తమ సూచనలు కోరుకుంటున్నా సందర్భంలో కనీసం స్పందించకపోగా జరిగిన పొరపాటును కేసీఆర్ అంగీకరించకపోవడం విడ్డూరం. అంతే కాదు "ప్రభుత్వం వెంట పడతాం వేటాడుతాం" అంటూ ఆటవిక అనాగరిక భాష వినియోగిస్తున్న ప్రతిపక్ష బారాస పార్టీపై ప్రజలు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు కఠినంగా వ్యవహరించాలి. బారాస పార్టీ ప్రజా వ్యతిరేక ఆలోచనలను ఎండగట్టే క్రమంలో ఒంటరి చేయడమే ప్రస్తుతం ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం .అందులో భాగంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి తమ తప్పును తెలుసుకునే విధంగా ఓటమి అంచుకు తరిమికొట్టాలి. తెగించి మాట్లాడడం, ప్రభుత్వ పరువును బజారుకీడ్చడం, సక్రమ పాలనకు ముళ్ళు గు చ్చడం తన గోతిని తానే తవ్వుకోడమే అవుతుంది. ఇది అహంకారం, ఆదిపత్యం తప్ప మరొకటి కాదు. ఆనుత్పాదక రంగం పైన ఎక్కువగా ఖర్చు చేసి, కాయిలా పడిన ప్రభుత్వ పరిశ్రమలను తెరిపించక ప్రభుత్వ రంగాన్ని కూలదోసి, ప్రైవేటులో విశ్వవిద్యాలయాలను ప్రారంభించి ప్రజలకు విద్యను దూరం చేయడంతో పాటు, గుట్టలు ప్రకృతి విధ్వంసానికి తెరలేపి, భూ కబ్జాలు, భూ దందాలు అక్రమార్జ నకు జీవం పోసి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజాధనాన్ని కొల్లగొట్టి, భూస్వాములు సంపన్న వర్గాలకు దోచిపెట్టిన మీ పరిపాలన గురించి ఒక్కసారి ఆలోచించుకుంటే మంచిది. చేసిన తప్పులను దాచుకుంటే ప్రజలు మరిచిపోవడానికి సిద్ధంగా లేరు .మీ ప్రభుత్వం కూలిపోవడానికి ప్రజల అసమ్మతి, మేధావుల చైతన్యం, గాడి తప్పిన పాలన, అహంకారం, అధికారం పట్ల మక్కువ ప్రధాన కారణాలని ఇప్పటికైనా గుర్తించి విజ్ఞత ప్రదర్శించి బాధ్యత గల ప్రతిపక్షంగా మసులుకోవడమే ప్రస్తుత కర్తవ్యం.... అంతకుమించి ప్రత్యామ్నాయము లేనేలేదు.

## వరకట్న వేధింపులు తాళలేక ఆత్మహత్య

**తరంగాలు/ హైదరాబాద్:** అగ్నిసాక్షిగా జీవితాంతాం తోడుంటానని మనువాడిన వాడే ఆమె పాలిట యముడిగా మారాడు. అదనపు కట్నం కోసం తల్లిదండ్రులతో కలిసి వేధింపులకు పాల్పడ్డాడు. ఇన్నాళ్లు అత్తారింటి వేధింపులను పంటి బిగువున భరించిన ఆ సోదరి ఇక చావే శరణ్యమనుకొని బలవన్మరణానికి పాల్పడింది. వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజుల రామారంలో చోటు చేసుకుంది. అరుధంతి(28) అనే వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కట్నం కోసం భర్త, అత్తమామలే వేధించారని, తన మరణానికి వారే కారణమని సూసైడ్ నోట్ రాసి తనువు చాలించింది. అరుధంతి మృతితో గాజుల రామారంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేటితో ముగియనున్న గడువు



**తరంగాలు/ హైదరాబాద్:**తెలంగాణలో ట్రాఫిక్ పెండింగ్ చలాన్లకు గడువు నేటితో ముగియనుంది. వాహన చలాన్లకు ప్రభుత్వం భారీ రాయితీ ఇచ్చింది. అది ఈ రోజు రాత్రి 11:59 గంటలకు ముగియ నుంది. చివరి నిమిషం వరకూ ఎదురుచూడకుండా ముందే చలాన్స్ చెల్లించుకోవాలని ట్రాఫిక్ విభాగం అధికారులు చెబుతున్నారు. మరో సారి గడువు పెంచే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాహనదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీని ప్రకటించింది. అయితే తొలుత ప్రకటించిన ప్రకారమైతే జనవరి 10 తోనే గడువు ముగియాల్సి ఉంది. అయితే పెండింగ్ చలాన్ల చెల్లింపునకు వాహనదారుల నుంచి భారీగా స్పందన వస్తుండడంతో గడువును జనవరి 31 వరకూ పెంచింది. ఆపై నేటి వరకూ గడువును పొడించింది. సాంకేతిక సమస్యలతో చెల్లింపుల్లో ఆలస్యమవుతుందని పోలీసు వర్గాలు గతంలో తెలిపాయి. ఈ క్రమంలో నేటితో గడువును పొడిగించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## చంద్రబాబు పాలన విషవృక్షం

**- ఏపీ సీఎం వైఎస్ జగన్**



**అమరావతి:**ఏపీని ఐదేండ్ల పాటు పరిపాలించిన టీడీపీ చంద్రబాబు పాలన విషవృక్షమైతే వైసీపీ పాలన కల్పవృక్షంలాంటిదని ఏపీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగీపురం గ్రామంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఏర్పాటుచేసిన జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలని విమర్శించారు. పేదవాళ్లకు మంచి చేయాలన్న తపన చంద్రబాబుకు లేదని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో సాధ్యం కాని హామీలతో మోసం చేసేందుకు వస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. లంచం లేని సంక్షేమ పాలనను అందిస్తున్నామని వెల్లడించారు. పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## శాకాహార లక్ష సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** శాఖాపర లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపిడివో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నూతనంగా బదిలీపై జిల్లాకు వచ్చిన ఎంపిడివో లు కలెక్టర్ కు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. బదిలీలు, పోస్టింగ్ లు ప్రతి ఉద్యోగికి కొత్త జన్మ లాంటిదని, కొత్త స్టేషన్ కి వెళ్లినప్పుడల్లా, ప్రజాప్రతినిధులు, ప్రజలు క్రొత్త వారు ఉంటారని, ఇప్పుడు ఎలా పనిచేస్తున్నారు, ప్రజలకు ఎంత అందుబాటులో వుంటున్నారు, ఎంత బాధ్యాయుతంగా, ఎంత నిజాయితీతో వున్నారు అన్నది ముఖ్యమని అన్నారు. క్రొత్త ప్రభుత్వం, ప్రజలు క్రొత్త అంచనాలతో ఉంటారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున, ఎంపిడివో లపై ఎంతో బాధ్యత ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ఉందని, గ్రామాల్లో ప్రత్యేక అధికారులను మార్గనిర్దేశం చేస్తూ, ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ఎంపిడివో లు చేసే పనులతో గ్రామాల్లో మార్పు వస్తుందన్నారు. ఎన్నికల సమయమని, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి, అందరూ ఉపాధి హామీ పనులపై ఆధారపడతారని, ప్రతిఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అవసరమైతే జాబ్ కార్డులు ప్రింట్ చేయించాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 5 వేల ఉపాధి హామీ కూలీలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. షెల్ఫ్ వర్క్ లు సరాసరి 200 కి తగ్గకుండా చూడాలన్నారు. మంజూరు పనులు వారంలోగా పూర్తికి చర్యలు తీసుకోవాలని, క్రొత్త పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రత్యేక అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నర్సరీల్లో త్వరగా మొలకెత్తే మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రాజెక్ట్ రాస్తా లో భాగంగా గ్రామాల్లోని డొంకల ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ లో భాగంగా దరఖాస్తుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో విధుల నిర్వహణ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో వేజ్ సీకర్స్ సరాసరి 23 ఉన్నట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి 50 మందికి తగ్గకుండా కూలీల గుర్తింపు చేయాలన్నారు. జిల్లాలో 1058 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి గాను ఇంకనూ 390 లకు క్యాప్చరింగ్ చేయాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ క్రింద చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఆర్. డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిప్యూటీ సిఇఓ బి. నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటరీ సురేష్ సస్పెన్షన్




**పర్వతగిరి:(తరంగాలు):-** పర్వతగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సెక్రటరీ చింతకాయల సురేష్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సంజీవరెడ్డి తెలిపారు. పర్వతగిరి సొసైటీ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిని కొనుగోలు చేసినందుకు, భూమి కొనుగోలు విషయంలో అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా సంఘం నిధులను వినియోగించినందున సస్పెండ్ చేసినట్లు తెలిపారు. తాత్కాలికంగా వర్ధన్నపేట సెక్రెటరీ వెంకటయ్య కు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

## కొత్త టెక్నాలజీతో సైబర్ దాడులు



**ఢిల్లీ:** రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్న వేళ బహుళ దిగ్గజ కంపెనీలు చేసిన ప్రకటన ఆందోళనకు గురి చేస్తోంది. హ్యాకర్లు సైబర్-అటాక్ టెక్నిక్‌లను మెరుగుపరుచుకోవడానికి చాట్‌జీపీటీ వంటి ఎల్ఎల్ఎమ్‌లను ఉపయోగిస్తున్నారని మైక్రోసాఫ్ట్, ఓపెన్ఎఐ కంపెనీలు గురువారం వెల్లడించాయి. లక్ష్యాలపై పరిశోధన, సామాజిక ఇంజినీరింగ్ పద్ధతులను రూపొందించడం కోసం వంటి సాధనాలను ఉపయోగిస్తున్నట్లు చెప్పాయి. రష్యా, ఉత్తర కొరియా, ఇరాన్, చైనాల్లో వీరు స్థావరాలు ఏర్పరుచుకున్నట్లు గుర్తించాయి. ఆయా దేశాలకు చెందిన ప్రముఖులు సైతం ఈ ముఠాలో ఉన్నట్లు గుర్తించాయి. వారి ఓపెన్ ఏఐ అకౌంట్లు రద్దు చేసినట్లు మైక్రోసాఫ్ట్ యాజమాన్యం తెలిపింది. ప్రజలు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీలు అడిగితే చెప్పకూడదని అంటున్నారు.

## 50మంది ప్రయాణికులను కాపాడి.. కన్నుమూశాడు




**ఖమ్మం:**జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ కన్నుమూశాడు. వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన కాకాని శ్రీనివాసరావు సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని అద్దె బస్సుకు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 15వ తేదీన ఉదయం సత్తుపల్లి నుండి ఖమ్మం వైపు 50 మంది ప్రయాణికులతో బస్సు వెళ్తుండగా శ్రీనివాసరావుకు గుండెనొప్పి వచ్చింది. దీంతో గుండెలో నొప్పిని భరిస్తూనే బస్సును కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆపాడు. ఇది గుర్తించిన ప్రయాణికులు ఆయన్ను ఆస్పత్రిలో చేర్చారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసరావు తుది శ్వాస విడిచాడు. గుండెపోటుతోనే ఆయన కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం కలిగించకుండా గుండెపోటుకు గురైనప్పటికీ, ఆసుపత్రి వద్ద బస్సును సురక్షితంగా నిలిపడంతో పెను ప్రమాదం తప్పింది. శ్రీనివాస రావుకు విధుల పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసిస్తూనే ప్రయాణికులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు శ్రీనివాస రావు వేంసూరు మండలం, రామన్నపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

- అదనపు కలెక్టర్ అశ్వని తానాజీ వాకాడే...





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ జిల్లాలో సంక్షేమ గురుకులాలలో ప్రభుత్వ కొలువులు పొందడం హర్షించదగ్గ విషయమని, విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్వని తానాజీ వాకాడే పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ట్రైబల్ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ సంక్షేమ గురుకులాలలో ఉద్యోగాలు సాధించిన 42 మంది ఉద్యోగులు నియామక పత్రాలు పొందుటకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం కు వెళ్లటానికి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడ్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ కొలువులు సాధించి ఉద్యోగ నియామక పత్రాలు పొంది విధి నిర్వహణలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి మంచి పేరు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ఆర్ సి ఓ మనోహర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ, సూపరిండెంట్ మంగ మల్లయ్య సోషల్ వెల్ఫేర్ సూపర్డెంట్ జి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం కల్పించండి


- అంగారుగూడెం ప్రజల విజ్ఞప్తి





**పినపాక/తరంగాలు:** కరకగూడెం మండలం కన్నాయిగుడెం పంచాయతీ పరిధిలోని అంగారుగూడెం గ్రామస్థులు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. గురువారం నాడు సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రతినిధులతో మాట్లాడుతూ... ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ మొర ఆలకించే నాయకుడే కరువయ్యారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రం తమ ఓట్లను పొందడానికి అనేక హామీలతో వస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు . వైద్య సౌకర్యం , పిల్లల చదువులకు, పాఠశాలలకు వెళ్లడానికి రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అనారోగ్యంతో బాధపడే రోగులను తరలించడానికి కూడా 108, 104 వాహనాలు కూడా రాని పరిస్థితి ఉందని వాపోయారు .సమస్యను అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమస్యను పరిష్కరించాలని, రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోఆప్టెడ్ సభ్యులు సర్వర్



**పర్వతగిరి/తరంగాలు:** పర్వతగిరి మండల కేంద్రంలోని ఆశాలపల్లి సమీపంలోని కూచన గార్డెన్ లోజరిగిన దౌలత్ నగర్ నివాసి బండి వెంకటేశ్వర్లు కుమారుడు సాయిక్రిష్ణ వివాహమహెూత్సవంలో పాల్గొనివధూవరులను అశీర్వదించిన జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కొమురయ్య,మాజీ సర్పంచ్ కొల్లూరివెంకటేశ్వర్లు, బొమ్మెరసుధాకర్,పల్లకొండ సూర్యప్రకాశ్, వద్దిరాజు, పిండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి: మేనేజర్ మోహన్ రావు




**పినపాక/తరంగాలు:** ప్రజలు ప్రభుత్వరంగ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మొండికుంట యూనియన్ బ్యాంక్ మేనేజర్ మోహన్ రావు అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు మొండికుంట బ్రాంచ్ నందు ఉత్తమ ఖాతాదారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని,రైతులు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలను, బంగారు ఆభరణాలపై రుణాలు, వ్యాపార రుణాలు పొందవచ్చని అన్నారు. ప్రైవేటు సంస్థల్లో అప్పులు తీసుకుని అధిక వడ్డీ భారినపడకుండా తక్కువ వడ్డీకి ప్రభుత్వరంగ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ప్రీమియంతో బ్యాంకు భీమా సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది.వెంకటేశ్వర్లు,అప్పలరెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల చేయి చేయి కలిపి కార్మికుల సత్తా చాటాలి

- రేపు జరిగే సమ్మెలో కార్మికులు, కర్షకులు స్వచ్ఛందంగా పాల్గొనాలి
- సిపిఎం మండల కార్యదర్శి వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రరాజు



**పినపాక/తరంగాలు:** కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రేపు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మండలం లో ఉన్న అన్ని కార్మిక సంఘాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వామపక్ష నాయకులు కోరారు. గురువారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పద్మనాభ రాజు, సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్నలు మాట్లాడుతూ రేపు జరిగే సమ్మెలో కార్మికుల సమస్యలు పరిష్కార మయ్యే దిశగా కార్మికుల చేయి చేయి కలిపి కార్మికుల సత్తా చాటాలని దేశ వ్యాప్త సమ్మె నుజయప్రదం చేయాలన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్,మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన కార్మికుల, రైతుల, సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించకపోగా అనేక సమస్యలను నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, 12 గంటల పని విధానం అమలు చేస్తుందన్నారు. రేపు జరిగే సమ్మెలో కార్మికులు, కర్షకులు, వ్యాపారస్తులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మనోహరా చారి, పత్తిపాటి నాగేశ్వరరావు, వెంకటాచారి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు పూస వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కురసం లక్ష్మయ్య, సిఐటియు మండల నాయకులు దడిగల సత్యనారాయణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 285వ జయంతిని శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి





**తరంగాలు /నర్సంపేట:** సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ గిరిజన ప్రజలందరికీ (భోగ్ బండారో) శుభాకాంక్షలు తెలియచేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడా-గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు దక్కడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం జరిగింది. వారి సంక్షేమం కోసం అనేక నిధులను కూడా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా మరొక్కసారి నియో జకవర్గ, రాష్ట్ర గిరిజన సోదరసోదరి మణులందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తు న్నాను ఈ కార్యక్రమంలో ఖానాపురం గుగులోత్ కిషన్ నాయక్, టీటీడీఓ సౌజన్య,యమ్ ఆర్ ఓ,డాక్టర్ మనోజ్ లాల్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, మోహన్ నాయక్,బానోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లకుంటలో పగలు, రాత్రులు తేడా లేకుండా వెలుగుతున్న వీధి దీపాలు

- పట్టించుకోని గ్రామ సిబ్బంది, అధికారులు



**తరంగాలు /సంగెం :** గుంటూరుపల్లి గ్రామ శివారు నల్లకుంటలో గత నెల రోజుల నుండి వీధిలైట్లు డే నైట్ వెలుగుతు వందల యూనిట్ల కరెంటు వృధా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో సర్పంచ్ పదవిలో ఉన్నా ఆయన పట్టించుకోలేదని, నిరంతరం వీధి లైట్లు వెలుగుతుండడంతో కరెంటు బిల్లు ఎక్కువ రాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వీధి లైట్ల విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం మనీ ప్రజలు మండిపడుతున్నారు. ప్రత్యేకాధికారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కనీసం నల్లకుంట వైపు కూడా కన్నెత్తి చూడలేదని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ కనీసం పంచాయితీ సిబ్బందితో రోడ్లు,డ్రైనేజీలు కూడా శుభ్రం చేయించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ గుంటూరుపల్లిలో మాత్రమే సిబ్బంది రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నారు. నల్లకుంటలో వీధిలైట్లు, డ్రైనేజీలు, రోడ్ల విషయంలో ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా నిత్యం వెలుగుతున్న వీధిలైట్లకు స్విచ్ ఆఫ్ బటన్ అమర్చి విద్యుత్ ఆదా చేయాలని, దీనికి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి



**తరంగాలు /సంగెం :** ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన చాపర్తి కుమారస్వామి కి గత 20 రోజుల క్రితం యాక్సిడెంట్ కాగా కాలు బొక్క విరుగగా విషయం తెలుసుకున్న ఆపద్బాంధవుడు అందరి బంధువు జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అల్లం. మర్రెడ్డి కొమ్ము. శ్రీకాంత్ కందికొండ. రాజు మాదాసి. రాంబాబు తోట. కమలాకర్ ఏంబాడీ. రాజకుమార్ యోగేందర్ ఉదయ్ కనుకయ్య చాపర్తి రాజు సూరయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కలిసిన ఆర్డీఓ మధు



**తరంగాలు/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో//**బదిలీపై జిల్లాకు కేటాయించిన కొత్తగూడెం ఆర్డీఓ మధు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.


# ప్రభుత్వ వైద్యం.. నేతిబీర చందమేనా...


- పేరుకే ఈ ఎన్ టి వైద్యుడు..
- ఈ ఎన్ టి సేవలు అందుతున్నాయా..
- దంత వైద్యుడు ఉన్నా లేనట్లేనా...
- పన్ను పీకలే. పన్ను పెట్టలే..
- అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శనిలా ప్రభుత్వ ఆసుపత్రి..
- వైద్యులందు ఈ వైద్యులే వేరయా....
- అందని ద్రాక్షాలా ప్రభుత్వ వైద్యం...




**పినపాక/తరంగాలు:** భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత నాలుగు ఐదు సంవత్సరాల నుంచి ఈ ఎన్ టి డాక్టర్ అందుబాటులో ఉన్న ప్రజలకు మాత్రం చెవి ముక్కు గొంతు డాక్టరు ఉన్నారో లేరో తెలియని పరిస్థితి ఇన్ని సంవత్సరములుగా చెవి ముక్కు గొంతుకు సంబంధించినటువంటి సర్జరీలు జరిగాయా జరగలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు అన్ని రకాలైనటువంటి వైద్యం అందుబాటులో ఉండాలని ప్రభుత్వం డాక్టర్లను నియమిస్తుంటే ఇక్కడ మాత్రం కొంతమంది డాక్టర్లు పనితీరు అసలు బాగాలేదు. దీనిపై ఎన్నిసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏటువంటి ఉపయోగం లేదు. అదేమిటంటే ఈ ఎన్ టి కి సంబంధించినటువంటి పరికరాలు లేవని చెప్తుంటారు. పేద ప్రజలు చెవి ముక్కు గొంతు సమస్యలు వస్తే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఆ రాసే నాలుగు టాబ్లెట్లు తీసుకోవడం తప్ప ఎటువంటి శస్త్ర చికిత్సలు జరగడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఐటీడీఏ అధికారులు స్పందించి చెవి ముక్కు గొంతుకు సంబంధించినటువంటి సేవలు పూర్తిస్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి







**తరంగాలు / ఖానాపురం:** మండలం రాగంపేట గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు పూర్ణకుంభంతో పలికారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, పెద్దమ్మతల్లి కృపా కటాక్షంతో రాగంపేట గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ బాధ్యులు, ముదిరాజ్ కులస్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వన్డే వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు







**తరంగాలు/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో:** ఆవిష్కర్తలు, రైతులు మధ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి వన్డే .. వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో టిఎస్ఐసి మరియు నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్డే ... వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్ఐసి మరియు నాబార్డు ఏర్పాటు చేసిన వన్ డే .. వన్ ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందించారు. క్షేత్ర స్థాయి ఆవిష్కరణల ప్రదర్శన నిర్వహించినట్లు చెప్పారు. రైతులకు అండగా నిలిచే ప్రత్యేక కార్యక్రమమని చెప్పారు. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టి ఎస్ ఎల్ ఐ) ఆధ్వర్యంలో, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమానికి 750 మందికి పైగా రైతులు, ప్రజలు, ఆసక్తి కలగిన వ్యక్తులు హాజరయ్యారని చెప్పారు. వ్యవసాయం, నీటి వ్యవస్థలు, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ మరియు గ్రామీణ సంఘాలను మెరుగుపరచడానికి మార్గాలను కనుగొన్న 30 మంది ఆవిష్కర్తల నుండి వారి కొత్త ఆలోచనలను ప్రదర్శనలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఆలోచనలు రైతులకు మార్పును కలిగిస్తాయని చెప్పారు. సంచలనాత్మక పరిష్కారాల అమలు, వినియోగాలను సులభతరం చేస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయి ఆవిష్కరణలకు మార్కెట్ను ఏర్పాటు చేయడంలో ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయి ఆవిష్కరణల కోసం మార్కెట్ను సృష్టించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనలు ఆవిష్కర్తలు మరియు లబ్ధిదారుల మధ్య విలువైన సంబంధాలను సులభతరం చేయటమే కాక, రైతులు, స్థానిక సంఘాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను స్వీకరించి అమలు చేయడంపై చర్యలను ప్రోత్సహిస్తాయని చెప్పారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో వినూత్న పరిష్కారాల విస్తరణ, రైతులు మరియు స్థానిక





కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, తక్కువ-ధర స్థిరమైన పరిష్కారాలపై అవగాహన పెరగడం, 30 మంది భాగస్వామ్య ఆవిష్కర్తలకు కొత్త మార్కెట్ యాక్సెస్ మరియు వ్యాపార అవకాశాలు వంటివి ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ఫలితాలు సాధనకు ఉపయోగపడతాయని చెప్పారు. తెలంగాణలో ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ముఖ్య లక్ష్యాన్ని ఈ కార్యక్రమం చాటి చెబుతుందని చెప్పారు. గ్రామీణ ఆవిష్కర్తలకు వేదికను కల్పించడం ద్వారా, రాష్ట్రంలో సానుకూల మార్పులను నడపడానికి సహకారాన్ని ప్రోత్సహిస్తుందన్నారు.

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ భారతదేశపు అత్యున్నత అభివృద్ధి బ్యాంకుగా కొనసాగుతుందని, ఆర్థిక మరియు ఆర్థికేతర జోక్యాలు, ఆవిష్కరణలు మరియు సంస్థాగత అభివృద్ధి ద్వారా స్థిరమైన మరియు సమానమైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి అంకితం చేయబడినట్లు చెప్పారు. రైతుల సాధికారత మరియు గ్రామీణ ప్రకృతి దృశ్యంలో సానుకూల మార్పులను అభివృద్ధి పరచడానికి నాబార్డ్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ ప్రారంభించిన స్టేట్ ఇన్నోవేషన్ 2017లో స్థాపించబడినట్లు చెప్పారు. ఇన్నోవేశన్ సెల్ గుర్తించబడిన ఆవిష్కర్తలు, స్టార్టప్లు, వ్యవస్థాపకులు, ఆవిష్కరణల ఉత్ప్రేరకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడానికి ఒక సమగ్ర విధానంతో ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న జరిగే కార్మిక, గ్రామీణ భారత్ బంద్ను జయప్రదం చేయండి

- మోదీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక విధానాలను వ్యతిరేకించండి
- విద్యార్థి ఉద్యమ నాయకుడు కామగోని శ్రావణ్



**తరంగాలు/కేసముద్రం/:** గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న కార్మిక, గ్రామీణ భారత బందును విజయవంతం చేయాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు కామగోని శ్రావణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతు లికేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటు, పెట్టుబడిదారీ, కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తూ కార్మిక రంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని అన్నారు. అలాగే ప్రస్తుతము అమలులో ఉన్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా నూతనంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, గతంలో ఢిల్లీ పరిసర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు నిర్విరామంగా పోరాటం చేసిన రైతన్నలపై గతంలో అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పటికి కూడా ఆ కేసులను ఎత్తివేయకుండా మోడీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరి ఘటనలో మరణించిన అన్నదాతల కుటుంబాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వ తీరు, ఆ ఘటనకు సంబంధించిన కారకులపై ఇంతవరకు చర్యలు తీసుకుపోవడం చాలా దూరదృష్టకరం అన్నారు. అలాగే చాలా రోజులనుండి రైతన్నల న్యాయమైన డిమాండ్ ఐన లిపండించిన పంటకు కనీస మద్దతు ధరను ప్రకటించకపోవడం రైతన్నపట్ల కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో పూర్తిగా స్పష్టంగా కన్పిస్తుందని వారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అధికారంలోకి వస్తే లిసంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయలేకపోయిందని, , దేశంలో నిరుద్యోగ యువత రేటు రోజురోజుకు పెరిగిపోతున్నదని, లినూతన జాతీయ విద్య విధానం -2020 పేరుతో విద్య కాషాయకరణ కార్పొరేటికరణను ప్రోత్సహిస్తున్నరని, పాఠ్య పుస్తకాల నుంచి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రతో పాటు డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించే ప్రయత్నం చేస్తూ పాఠ్య పుస్తకలలో మనువాదాన్ని ప్రేరేపించే చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారనీ, మోడీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక, కర్షక, విద్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే గ్రామీణ, కార్మిక బందును విజయవంతం చేయాలని ఈ యొక్క బందుకు అన్ని పాఠశాలల యమాన్యాలు, దుకాణదారులు, ప్రజలు ఈ యొక్క బందులో స్వచ్ఛందంగా పాల్గొని గ్రామీణ భారత బందును జయప్రదం చేయగలరని కోరుతున్నాను.

# పోలీస్ కమిషనర్ను కల్సిన నూతన ఏ.సి.పిలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలొని వివిధ డివిజన్లల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసిపిలు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసారు. పోలీస్ కమిషనర్ కమిషనర్ను కల్సిన వారిలో కాజీపేట, నర్సంపేట, జనగాం,వర్థన్నపేట, మామూనూర్ ఏసిపిలు తిరుమల్, కిరణ్కుమార్,దామోదర్ రెడ్డి, నర్సయ్య,సతీష్ బాబు వున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిబద్దతతో పనిచేస్తూ బాధితులకు సేవలందించాలని,నిరంతరం తన పరిధిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పనతీరుపై పర్యవేక్షణ వుండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్



**తరంగాలు/కేసముద్రం/:**కేసముద్రం పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీ కి చెందిన సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్ నూతన గృహప్రవేశానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారిని ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించి వారు వారి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**తరంగాలు/కేసముద్రం :** కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో సంత్ సేవాలాల్ మహారాజు 285వ జయంతి, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మికవేత్త సంఘ సేవకులు శ్రీ సంతు సేవలల్ మహారాజు గారు అని ఆయన అన్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గిరిజన సంఘం జిల్లా నాయకులు జాటోత్ బిచ్చా నాయక్ గుగులోతు లక్ష్మణ్ ధారావత్ వీరన్న బానోత్ నరేష్ వాంకుడోత్ ఆలు దాన్జా నాయక్ సాయిలు నారబోయిన రాజు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు







**పర్వతగిరి/తరంగాలు:** స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ అధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాలలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో బంజారాల సాంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్వేరోస్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ గారె జయరాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బంజారా ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తిరిగి తమ సమాజానికి సేవ చేయడం ద్వారా ఆయన లక్ష్యాన్ని కొనసాగించిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్మాస్టర్ రవిలాల్ ఉపాధ్యాయులు సురేష్, మోహన్ సాంబయ్య, రవీందర్, రవి స్వేరోస్ జిల్లా నాయకులు బానోత్ రమేష్, చిన్నపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**తరంగాలు / నర్సంపేట:** నర్సంపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొని చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గిరిజన నాయకులు శంకర్ నాయక్,ఖానాపురం గుగులోతు కిషన్ నాయక్,గోపాల్ నాయక్,నునవత్ మోహన్ నాయక్, మూడు పూల్ సింగ్ నాయక్,బోడ కిషన్,ఉద్యోగులు టీటీడీఓ సౌజన్య, యం ఆర్ ఓ మరియు పార్టీ నాయకులు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాఖమూరి హరి బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్ వేముల సాంబయ్య, బత్తిని రాజేందర్, గుంటి ప్రకాష్, వంకుడోత్ వాగ్య నాయక్,రమేష్ నాయక్, మోహన్ మహిళలు పద్మ బబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసమే ఈ బడ్జెట్

- **వరంగల్ నగరాన్ని దత్తత తీసుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను కడగాలి**
- **బడ్జెట్ సమావేశాల్లో...వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** అసెంబ్లీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీప్ దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయిని రాజేందర్ రెడ్డి అనంతరం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసమే ఈ బడ్జెట్ ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్ష మేరకు రూపొందించిన బడ్జెట్ ను అందరం స్వాగతిదిద్దాం.శాసనసభకు మొదటి సారిగా ఎన్నో ఆశలతో వచ్చిన మాకు ఎంతో హుందాగా ఉంటదని అనుకున్నాం.కానీ రెండు మూడు సార్లు గెలిచి శాసన సభలో అడుగు పెట్టిన బిఆర్ఎస్ ఎం.ఎల్.ఏ లు రెండు నెలలకే సహనం కోల్పోయి మాపై విమర్శలు చేస్తూ సలహాలు,సూచనలు ఇవ్వకుండా,ఎక్కడ మా ప్రభుత్వం పై మంచి మార్కులు వస్తాయనో మాపై ఈ విధంగా మాట్లాడటం బాదేస్తుందన్నారు. కడియం శ్రీహరి సీనియర్ నాయకులు మాకు ఆయనంటే గౌరవం వరంగల్ కు ఎంతో చరిత్ర ఉంది అని చెప్పిన శ్రీహరి వరదలు వచ్చినప్పుడు హన్మకొండ నగరం మునిగిపోయినప్పుడు మీరు మంత్రులు ఏం.ఎల్. ఏ లు ఎక్కడకు పోయారు? ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు,వరంగల్ ను ఆరు జిల్లాలుగా విభజించి 20 ఏళ్ల అభివృద్ధి వెనుకబడి నప్పుడు మీరు మీ ప్రభుత్వం ఎక్కడికి పోయింది ఎందుకు మాట్లాడలేదు. ఈ 10 సంవత్సరాలు వరంగల్ గురించి ఎన్నడూ పట్టించుకోని మీరు ఆరోజు ఎందుకు మాట్లాడలేదు.ఈ రోజు మీరు వరంగల్ గురించి అభివృద్ధి గురించి సమస్యలపై మాట్లాడుతున్నారు.ఈ రోజు వరంగల్ గుర్తు వచ్చిందా? తెలంగాణ రాష్ట్రానికే ప్రామాణికంగా ఉన్న 2వ అతిపెద్ద ఆసుపత్రిలో మనుషులు బతికి ఉన్నప్పుడే చికిత్స పొందుతున్న పేషంట్ల ను ఎలుకలు కొరికి నప్పుడు మాట్లాడలేదు.ఉన్న ఎంజీఎం ఆసుపత్రిని అభివృద్ధి చేయలేదు.పట్టించుకోలేదు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ పూర్తిచేయలేదు అప్పుడు కూడా మాట్లాడలేదు. కొత్త ఆసుపత్రి కడుతున్నం అని చెప్పి వరంగల్ సెంట్రల్ జైలు తరలించి ఆ స్థానంలో 18 అంతస్తులతో కడుతున్నామంటే సంతోసించాం. కొత్త మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కడతామని చెప్పి సెంట్రల్ జైల్ పత్రాలు మహారాష్ట్ర బ్యాంకులో 11 వందల 50 లక్షల కోట్లు అప్పు తీసుకు వచ్చి, 450 కోట్లు వరంగల్ మొఖాన కొట్టి మిగతా నిధులు రాష్ట్రానికి పట్టుకపోయినప్పుడు కూడా ఏం మాట్లడ లేదు. ప్రభుత్వంలో ఉండి ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన 10 మంది ఏంఎల్ఏలు ఉండి ఏం మాట్లాడలేదు.వరంగల్ జిల్లాలో ఉండే టైర్ రిట్రేడింగ్ ఫ్యాక్టరీ తరలి పోతుంటే మాట్లాడలేదు.మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ ఆఫీస్ తరలిపోతుంటే మాట్లాడ లేదు.ఈ రోజు కడియం శ్రీహరి వరంగల్ జిల్లా గురించి మాట్లాడి బాధపడుతుంటే ఆశ్చర్యమేస్తుంది. వరంగల్ జిల్లా 20 ఏళ్ళు వెనక్కి పోవడానికి కారణం మీ ప్రభుత్వం మీ బిఆర్ఎస్ నాయకులు కాదా ? ఈ రోజు వరంగల్ జిల్లాలో 10 సీట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఇచ్చారంటే మీకు ఇంకా మీకు అర్థం కావడం లేదా? ఇంకా మీరు ప్రభుత్వంలో ఉన్నారు అనుకుంటున్నారా ?ఈ రోజు మాట్లాడుతున్న కడియం శ్రీహరి వరంగల్ లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. వరంగల్ జిల్లాలో ఎవరికైనా ఇండ్లు మంజూరు చేశారో చెప్పాలి. మరి ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఏడు సంవత్సరాల నుండి 1200 వందల ఇండ్లు కట్టి ఇప్పటి వరకు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు. వరంగల్ జిల్లాకు చేసిందంతా చేసి ఈ రోజు బిఆర్ఎస్ నాయకులు చిలకపలుకులు మాట్లాడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు మాట్లాడిందే... అల్లుడు వస్తే ఇంట్లో ఎలా ఉంటాడు,వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి,జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇంట్లో ఉండి వార్తలు పంపడానికి ఇంటర్నెట్ కనెక్షన్ అన్నాడు. ఇవన్నీ చేశారా చేయలేదు,ఎప్పుడయినా మీరు మీ ముఖ్యమంత్రి తో ఈ విషయంపై మాట్లాడారా నిలదీశారా? ఈ రోజు వరంగల్ గురించి కడియం శ్రీ హరి మాట్లాడుతుంటే సిగ్గేస్తుంది. గత ప్రభుత్వాలు వరంగల్ కు చేసినటువంటి పాపాలను ఒక్కొక్కటి కడూక్కోవాలి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండో అతి పెద్ద నగరం కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు వరంగల్ నగరాన్ని దత్తత తీసుకోవాలని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ హాల్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీప్ దాస్ మున్షీ ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఈ నెల 17 న చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)

# పన్నెండవ స్నాతకోత్సవం 2024

**తరంగాలు /హనుమకొండ ప్రతినిధి**

ఈ నెల 17 న చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని పూర్వపు చైతన్య డిగ్రీ, పి.జి. కళాశాల స్వయం ప్రతిపత్తి కిషన్ పుర లోని పన్నెండవ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఛాన్సలర్ డా. సి హెచ్. వి.పురుషోత్తం రెడ్డి తెలిపారు.గురువారం కిషన్ పుర చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)ను 2019 సంవత్సరంలో గుర్తించి విశ్వవిద్యాలయం స్థాయిని ప్రకటించిందని ఈ సందర్బంగా ఈ నెల 17 తేదిన 12వ స్నాతకోత్సవాన్ని ఘనంగా మా పూర్వపు డిగ్రీ,పి.జి కళాశాల వారితో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా ఎస్. చంద్రశేఖర్,మాజీ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్,టెక్నోలో భారత ప్రభుత్వం,అతిధులుగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు,ఆంధ్ర ప్రదేశ్ పూర్వపు పర్యాటక, పంచదార,కార్మిక,ఉపాధి శాఖల మంత్రి అయిన ఐనుగాల పెద్ది రెడ్డి,డాక్టర్ ఎ.కళ్యాణ్ చక్రవర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్,డా.రెడ్డీస్ ల్యాబ్ హైదరాబాద్ వారు హాజరు అవుతారని తెలిపారు. మా విశ్వవిద్యాలయం 24 సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నదని ఇందులో భాగంగా




అమెరికాలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలతో కూడా స్టూడెంట్స్ ఎక్స్ చేంజ్ ప్రోగ్రాం ను,ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో అకడమిక్ ఇంటర్ ఫేస్ ప్రోగ్రాంలో బి.ఎస్సీ,బి.బి.ఎ. విద్యార్థులకు కోర్సు ప్రవేశపెట్టి అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నామన్నారు.అలాగే ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన ఐ.బి.ఎమ్.తో జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్ క్రింద అన్నీ కోర్సులకు విద్యను అందించే విధంగా,ఐ.ఐ.సి.టి., హిందూస్థాన్ బేక్ టెక్, సి.యస్.ఎ.,తెల్సా డయోగ్నోస్టిక్స్,వీకేర్ బయోలాబ్స్,దివిట్ మెడికల్ బిల్డింగ్ కంపెనీ,అమెరికా, అజారా హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలతో వివిధ అంశాలలో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నామన్నారు. ఈ నెల 17 న జరగబోయే స్నాతకోత్సవంలో 756 మంది విద్యార్థులు తమ డిగ్రీ పట్టాలను పొందనున్నారని తెలిపారు.ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ రెడ్డి,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.సి హెచ్ సాత్విక,రిజిస్ట్రార్ ప్రొ. ఎం. రవీందర్,ఓ ఎస్ డి డా.కె వీర వెంకటయ్య,అసిస్టెంట్ రిజిస్ట్రార్,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.రాంబాబు,డీన్ అఫ్ సైన్స్ ప్రొ.ఎం .సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి ఆఫ్రిన్ సిద్ధిఖీ



**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి:** నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ని జిల్లా రవాణా శాఖ అధికారి ఆఫ్రిన్ సిద్ధిఖి మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించారు.

## మడికొండ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ నాయకులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

మడికోండ పోలీసు స్టేషన్ కు కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి ప్రతాప్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్కతో శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు సమన్వయ సభ్యులు బస్కేరాజేందర్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దామెర్పుల కోటేశ్వరరావు,తేలు పున్నం చందర్,గంగుల రాజీరెడ్డి,ఎం రఘు, రాజమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి మద్దతుగా యువ భారతం

- అట్టహాసంగా అభి 'నవ' భాస్కర్ జన్మదిన వేడుకలు
- ఒక మహా నాయకుడు అరవింద్ అన్న ప్రణయ్ అన్న బిడ్డగా నన్ను ఈ లోకానికి పరిచయం చేస్తే
- మా బాబాయి తనకు ఎక్కడ ఇబ్బందిగా మారతాననే అభద్రతాభావంతో అణచాలనే కుట్ర మాత్రమే చేసిండు
- మోడీ హే ఫ్యూచర్ మోడీ నే ఫ్యూచర్
- మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ అభినవ్ కీలక వ్యాఖ్యలు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



**తరంగాలు /హనుమకొండ ప్రతినిధి :** నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇటీవల బీజేపీలో చేరిన స్వర్గీయ మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు యువనేత కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా తన అభిమానులు,బిజెపి యువత తొలిసారి ఓరుగల్లు నగరంలో బైక్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు... ఈ ర్యాలీలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు బిజెపి ప్రముఖులైన ధర్మపురి అర్వింద్ మరియు బిజెపి జిల్లా,రాష్ట్ర ప్రముఖులు,కార్పొరేటర్లు, యువత, అభినవ్ యువ అభిమానులు 500 ద్విచక్ర వాహనాలు,100 కార్లతో మడికొండలోని ఈనాడు కార్యాలయం నుండి కాజీపేట, అదాలత్,హనుమకొండ చౌరస్తా,ములుగురోడ్డు, మున్సిపాలిటీ,హంటర్ రోడ్డు మీదుగా కోడం ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి ఫంక్షన్ హాల్లో ఘనంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు%ొా% ఈ సందర్భంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ%ొా% యువ కెరటం అభినవ్ భాస్కర్ కు అఖండ కాషాయ దళం పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ట్రైసిటీస్ కాజీపేట- హనుమకొండ- వరంగల్ నగరాలతో తెలంగాణలో రెండో అతిపెద్ద నగరం మన ఓరుగల్లు%ొా% కానీ అభివృద్ధిలో మాత్రం ఇదోక వెనుకబడిన ప్రాంతం%ొా%తెలంగాణ వచ్చినంక కెసిఆర్ కుటుంబమే అన్ని రంగాల్లో వృద్ధి చెందిందింది కానీ మన నగరాలు అభివృద్ధిలో అక్కడే ఆగిపోయినయ్...కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కానీ మేడిగడ్డ పర్రెలు వాసింది.ఆ పర్రెలను కాంగ్రెసోళు ఎట్లా పెద్దగా చేద్దామా అని చూస్తుండ్రు... 10 ఏండ్లు పాలించిన కెసిఆర్ కు,కొత్తగా ఆరు అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసుకు కూడా తెలంగాణ అభివృద్ధి పట్టదు.. తెలంగాణ వస్తే మన వరంగల్లుకు ఎయిర్పోర్ట్ రావాలే కానీ, ఆంద్రాలో కొత్తగా 07 ఎయిర్పోర్టులు వచ్చినాయఅని అభినవ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ%ొా% మొన్ననే మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వచ్చి బిజెపిలో చేరిన విద్యావేత్త,నవనాయకుడు తన తండ్రికి తగ్గ తనయుడు అభినవ్ భాస్కర్ ను దీవించాలని బిజెపి నుండి చాలా మంది సీనియర్లు వచ్చిండ్రు,మెరికల్లాంటి యువసైన్యం నీ వెంట ఉంది. ఆ యువశక్తితో పార్టీని ఈ చారిత్రాత్మక నగరంలో మరింత బలోపేతం చేసి ఎవరికి అందనంత స్థాయికి బీజేపీ పెంచే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్నే మీరు జన్మించారు కనుక ఆయనలాగా అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జై భారత్ నినాదంతో అర్వింద్ ముగించారు. అనంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ%ొా% పార్లమెంట్ సమావేశాల్లో చాలా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ చాలా దూరం నుండి నన్ను ఆశీర్వదించేందుకు అర్వింద్ అన్న రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. బిజెపి దళంలో చేరిన నన్ను తమ బిడ్డలా భావించి ఆశీర్వదించేందుకు విచ్చేసిన సీనియర్ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఇక్కడ ఉన్నది ఒక 1000 మంది మాత్రమే కాదు. 1000 కుటుంబాలు%ొా% లక్ష మందిని ప్రభావితం చేసే కాషాయ సైనికులు నా వెన్నంటి ఉన్నారు.. వారు బిజెపి బలోపేతం కోసం కష్టపడుతారు. మొన్న జరిగిన ఢిల్లీ ప్రెస్ మీట్ లో ఒక మహా నాయకుడు అరవింద్ అన్న ప్రణయ్ అన్న బిడ్డగా నన్ను ఈ లోకానికి పరిచయం చేస్తే మా బాబాయి తనకు ఎక్కడ ఇబ్బందిగా మారుతాననే అభద్రతా భావంతో అణచాలనే కుట్ర మాత్రమే చేసిండు%ొా%ఇవాళ బిజెపి పక్షాన యువత ఎందుకు నిలుస్తుందో ఉదాహరణలతో చెప్తూ%ొా% మొన్న ఢిల్లీలో పార్టీలో చేరేందుకు వెళ్తే ప్రముఖులు బి.ఎల్ సంతోష్ 15 నిమిషాల సమయం కేటాయించి బీజేపీలో యువతకు ఉండే ప్రాముఖ్యతను అర్థం అయ్యేట్లు చేశారు.. అంతే కాకుండా తరుణ్ చుగ్ తనను కలిసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఆచారానికి అద్దంపట్టే చాలువాను తనకు కప్పేందుకు వస్తే%ొా% ఆయన ఆ క్షణం ఆ శాలువను నాకు కప్పి ఓరుగల్లు నుండి ఒక యువ కార్పోరేటర్ మన పార్టీలో చేరుందుకు వచ్చిండు స్వాగతం అంటూ నాకు ఆ శాలువాను కప్పి సన్మానించి పార్టీలో యువత ప్రాధాన్యతను చెప్పకనే చెప్పిండు%ొా%.కాబట్టి ఈ వేదికపై నుండి పోయిన సంవత్సరం ఒక నినాదం ఇచ్చాను.. అదేంటంటే మనమే ఫ్యూచర్%ొా% మనదే ఫ్యూచర్ అని కానీ ఈ సారి దాన్ని సరి చేస్తూ మోడీ హే ఫ్యూచర్%ొా% మోడీ నే ఫ్యూచర్%ొా% మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ నినదిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. సమావేశంలో చాలా మంది కార్పొరేటర్లు,సీనియర్లు తమ పార్టీలోకి అభినవ్ ను ఘనంగా ఆహ్వానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన యువ సైన్యానికి,బిజెపి కుటుంబానికి,దాస్యం కుటుంబ అభిమానులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సీనియర్ నాయకులు మార్తినేని ధర్మారావు,మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, గుండెటి విజయ రామరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు,పెసరు విజయ్ చంద్ రెడ్డి, డా.కాళిప్రసాద్,కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి,శివ కుమార్,రావుల కోమల కిషన్, జలగం అనిత రంజిత్,బైరి శ్రావణ్,బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, సిద్ధం నరేష్,యువత,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :** సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గిరిజన భవన్ అశోక కాలనీ,హనుమకొండలో సేవాలాల్ జయంతి ఉత్సాహ కమిటీ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి,ఆర్ డి ఓ రమేష్ పాల్గొని మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో లంబాడీల పాత్ర ముఖ్యమైనది,సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజన లంబాడీల జనాభా 14శాతం కలిగి ఉన్నారని కేంద్ర ప్రభుత్వం జనాభా నిష్పత్తి ప్రకారం కేంద్రంలో 14శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.భారత్ బచావో కేంద్ర సభ్యులు జై సింగ్ రాథోడ్ మాట్లాడుతూ దేశంలోనే గిరిజనులంతా ఒకే భాష ఒకే సంస్కృతి కలిగి ఉన్నారని వీరంతా ఒక తాటిపైకి రావలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఉదయ్



సింగ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల భాష గోర్బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో డి టి డబ్ల్యూఓ హనంకొండ ప్రేమ కళా రెడ్డి,ఎమ్మార్వో విజయ్ కుమార్,పూజారి ధారావత్ రామచంద్రనాయక్,సమ్మయ్య రాథోడ్,ప్రొఫెసర్ వీరన్న నాయక్,బానోతు జవహర్లాల్, నాయక్ పోరిక రాజ్ కుమార్, గిరిజన సంఘం వీరన్న నాయక్,బాదావత్ రాజు, లావుడియా వీరన్న,కాంగ్రెస్ నాయకులు విష్ణు రెడ్డి,సునీల్ నాయక్,యాకూబ్ నాయక్,ఏ ఎం ఓ సారయ్య నాయక్, పోరీక ఆత్మారాం,లావుడియా రవి నాయక్,వెంకట్ నాయక్,లావుడియా శీను నాయక్,ఎల్ కరుణాకర్ నాయక్,రాజేష్ నాయక్, అశ్విన్ నాయక్,రవి నాయక్, బానోతు జుమ్ము నాయక్ సర్పంచ్ రామల్ మరియు విద్యార్థులు డి టి డబ్ల్యూ ఓ కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బాలల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టండి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** బాలల హక్కులు,సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై కలెక్టర్ గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత మూడు నెలల కాలంలో ఐదు చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా 88 మంది బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు.పిల్లల సంరక్షణ,రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకురాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల కార్యకలాపాల వివరాలు ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు పంపాలని చైర్డ్ కేర్ ప్రొటెక్షన్ కమిటీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.శారద,కమిటీ నెంబర్లు బి.రామలీల.డాక్టర్ ఏ మధు,సంపత్,సుజాత, షాహిదా బేగం,డిస్ట్రిక్ట్ చైల్డ్ ఆఫీసర్ డి.రాజు,లీగల్ ఆఫీసర్ సురేష్ కుమార్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కే.శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు



**తరంగాలు/చెన్నారావుపేట:** దేశవ్యాప్తంగా నేడు చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలో సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డికి సమ్మె నోటీసు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికుల చట్టాలను సవరణ చేస్తూ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల అందరూ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ నాయకులు లక్కరాజు. టేకుల స్వామి బీరఘు, బాదావత్ రమేష్. ,అన్నబోయిన అనిల్ ,ప్రశాంత్. సునీల్ ముప్పిడి స్వామి, అనిల్ వీరన్న, వెంకన్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు



**తరంగాలు/పరకాల:** పరకాల నియోజకవర్గం నడికుడ మండలం వరికోల్ గ్రామంలో ఈ నెల 16వ తేదీ నుండి 21 వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి వనం ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని హనుమకొండ లోని వారి నివాసంలో వరికొల్ గ్రామ గౌడ సంఘం నాయకులు కలిసి ఆహ్వానించారు.

# సకాలంలో రుణాలు మంజూరు చేసి ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

- **జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సకాలంలో రుణాలు మంజూరు చేసి జిల్లాప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య బ్యాంకర్లకు సూచించారు.గురువారం జిల్లా సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ జిల్లాలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యత అప్రాధాన్యత రంగాలలో 2769.80కోట్ల రూపాయల రుణాల మంజూరు లక్ష్యం కాగా ఇప్పటివరకు 4,973 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. క్రాప్ లోన్స్-1,0162, వ్యవసాయ రంగానికి-2,358, పరిశ్రమలకు-928 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 3381 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని వివరించగా,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లాలోని బ్యాంకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. బ్యాంకులు మరింతగా ప్రజలకు చేరు విధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకర్లకు సూచించారు. జీవనభృతి కల్పించే ప్రాధాన్యత రంగాలలో ముఖ్యంగా పంట రుణాలు, స్వయం ఉపాధి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలు అందించాలని అన్నారు. ప్రాధాన్యతరంగ రుణాలకు రుణాలను మంజూరు చేయాలని అన్నారు. పరిశ్రమలు వెటర్నరీ ఎస్సై జి వాటితో పాటు ముద్రా,స్టార్టప్, టి-ప్రైడ్, పిఎంఇజీపి తదితర పథకాల రుణాలను అందించాలని అన్నారు.జిల్లాలో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహాన్ని మరింతగా పెంచాలన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందించాలన్నారు ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సకాలంలో బ్యాంకు సేవలు అందించి ఆర్థిక అభివృద్ధి కి తోడ్పాడాలని అన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వ్యవసాయ, స్వయం ఉపాధి,స్వయం సహాయక రుణాలను అందించాలని అన్నారు. జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నందున ఆయా రంగాల ప్రజలు లబ్ధి పొందేలా రుణాలు ఇవ్వాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,బ్యాంకుల ద్వారా ఇచ్చే ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాల వివరాలను ప్రతి బ్యాంకు ముందు ప్రదర్శించి వాటి ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చేలా చూడాలని,పశు సంవర్ధక శాఖ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచి రైతులకు అధిక ఆదాయం సమకూర్చడంతో పాటు జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన పాలు లభించేలా చూడాలని అన్నారు. అలాగే ఆర్బిఐ, యూపీఐ,ఎస్బిఐ ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాల్లో అధికారులు, బ్యాంకర్ల పాల్గొని బ్యాంకుల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సందర్భం గా 2024-25ఆర్థిక సంవత్సరానికి గాను 4,891.కోట్ల కార్యాచరణ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్, నర్సంపేట శాసనసభ్యులు, ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్, డి ఆర్ డి ఏ పి డి కౌసల్యాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, యూనియన్ బ్యాంక్ ఆర్ ఎం సత్యం,ఆర్బిఐ బ్యాంక్ అలీ బాబా, నాబార్డ్ జిఎం రవి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్,ఏపీజీవీబీ ఆర్, శ్రీధర్ రెడ్డి,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పశుసంవర్ధక శాఖ జెడి బాలకృష్ణ,మెప్మా పీడీ లు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 285 (బోగ్ బండరో)

- **వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్ అంగోత్ వెంకన్న**







**తరంగాలు / ఖానాపురం:** మండలం భద్రు తండా, మర్నాగి బోడ్ తండా గ్రామంలోని లంబాడా-గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలు ఎనలెనివని బంజారా మాజీ సర్పంచ్ వెంకన్న అన్నారు. 285వ జయంతి వేడుకలు ఖానాపురం మండలంలోని భద్రు తండా, మర్నాగి బోడ్ తండా గ్రామంలో బంజార మాజీ సర్పంచ్ వెంకన్న అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బంజారా కులదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాదు నెయ్యితో భోగ్ బండారో చేయగా వారి కుల దైవాలు ప్రత్యక్షం అయినట్లుగా భావిస్తూ జేజేలు పలికారు. అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా బంజారా మాజీ సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగోత్ సురేష్ నాయక్ ,బానోత్ లింగన్న నాయక్ , మూడు పాపా నాయక్ , అంగోత్ ఆలు, మాలోత్ రమేష్ నాయక్, వంకుడోత్ నర్సింగ్ నాయక్,వంకుడోత్ కుమార్ నాయక్ ,బానోత్ వీరన్న నాయక్,తండా వాసులు పాల్గొన్నారు.